


అధ్యక్షులు
థామస్ ఎస్. మాన్సన్ చేత

# జ్యోతివలె నిలబడుము

దేవాలయ సమర్పణలతో ఉమ్మడిగా జరుగు అనేక సంప్రదాయ వేడుకలకు హాజరయ్యే విశేషావకాశము నాకు కలిగింది. గత నవంబరులో అమెరికా, ఆరిజోనా ఫినేక్స్‌లో ఈమధ్య నేను హాజరైన దానితో కలిపి నేను వాటన్నిటిని ప్రేమించాను.

సంప్రదాయ వేడుకలందు హాజరయ్యే కడవరి దిన పరిశుద్ధ యువత అద్భుతమైన, గుర్తుంచుకోదగిన కార్యక్రమాలను జరుపుచున్నారు. గత సంవత్సరం ఫినెక్స్‌లో, వేడుకకు ముందు, "మీరు వెలుగు యొక్క పిల్లలు" అని పాల్గొన్నవారికి నేను చెప్పాను.

వారు వెలుగు యొక్క పిల్లలని సంఘ యువత తెలుసుకోవాలని నేను కోరుచున్నాను. ఆవిధంగా, వారు "లోకమందు జ్యోతులవలె" ఉండుటకు బాధ్యతను కలిగియున్నారు. సువార్త యొక్క సత్యమును పంచుకొనుటకు వారు బాధ్యతను కలిగియున్నారు. బహుగా చీకటి అగుచున్న లోకమునకు సువార్త జ్యోతిని ప్రతిబింబిస్తూ దేవాలయ దీపంగా నిలబడుటకు వారు పిలుపు కలిగియున్నారు. వారి జ్యోతి మండుతున్న స్థితి మరియు ప్రకాశవంతంగా మండుటను నిలుపుకొనుటకు బాధ్యతను వారు కలిగియున్నారు.

"విశ్వాసులకు మాదిరిగా" (1 తిమోతి 4:12) ఉండుటకు బదులుగా మనకై, మనము తప్పక విశ్వసించాలి. ఆత్మీయంగా బ్రతుకుటకు మరియు ఇతరులకు వెలుగు ప్రసరింపచేయుటకు అవసరమైన విశ్వాసమును మనము తప్పక వృద్ధి చేయాలి. మన జీవితాలకు ఒక లంగరుగా అది మారేంతవరకు మన సాక్ష్యమును మనము పోషించాలి.

నేడు మనకు అవసరమైన విశ్వాసమును సంపాదించి మరియు కాపాడుకొనుటకు అతి శక్తివంతమైన విధానముల మధ్య లేఖనాలను చదివి, అధ్యయనము చేయుట మరియు తరచుగా, ఏకరీతిగా ప్రార్థన చేయుట ఉన్నవి. సంఘము యొక్క యువతకు, నేను చెప్పుచున్నాను, మీరిదివరకు చేయని యెడల, ప్రతీరోజు లేఖనములు చదివి మరియు ప్రార్థించే అలవాటును ఇప్పుడే వృద్ధి చేయుము. ఈ రెండు ఆవశ్యమైన పద్ధతులు లేకుండా, బాహ్య ప్రభావాలు మరియు కొన్నిసార్లు జీవితము యొక్క కఠినమైన వాస్తవాలు మీ జ్యోతిని మసకగా చేయగలవు లేక ఆర్పివేయగలవు.

13–19 సంవత్సరాల వయస్సు సులభమైనది కాదు. సాతాను మిమ్మల్ని శోధించి మరియు మీ పరలోక గృహమునకు తిరిగి మిమ్మల్ని నడిపించు మార్గమునుండి మిమ్మల్ని వశ్యము చేయుటకు తన యావత్తు ప్రయత్నమును చేయునప్పుడు అవి ప్రధానమైన సంవత్సరాలు. మీరు చదివి, ప్రార్థించినప్పుడు మరియు మీరు సేవ చేసి,

విధేయులైనప్పుడు, మీరు "చీకటిలో ప్రకాశించు జ్యోతిని" (సి మరియు ని 6:21), మన మార్గదర్శి మరియు మన బలమును—ప్రభువైన యేసు క్రీస్తును కూడ సరిగా తెలుసుకొనగలుగుతారు. ప్రోగయిన చీకటిని చెదరగొట్టుటకు మనము పైకెత్తవలసిన జ్యోతి ఆయనే (3 నీఫై 18:24 చూడుము).

రక్షకుని మరియు ఆయన పునఃస్థాపించబడిన సువార్తను గూర్చి బలమైన సాక్ష్యముతో, మీరు ప్రకాశించుటకు పరిమితిలేని అవకాశాలను కలిగియున్నాడు. ఏ పరిస్థితిలో మిమ్మల్ని మీరు కనుగొన్నప్పటికిని, అవి ప్రతీరోజు మిమ్మల్ని చుట్టుముడతాయి. రక్షకుని యొక్క మాదిరిని మీరు అనుసరించినప్పుడు, మీ స్వంత కుటుంబ సభ్యులు, తరగతి సహచరులు, సహోద్యోగులు, కేవలము పరిచయస్తులు, లేక పూర్తిగా పరాయివారు అయినప్పటికిని—మీ చుట్టూ ఉన్నవారి జీవితాలలో జ్యోతిగా ఉండు అవకాశమును మీదగును.

మీరు లోకమునకు జ్యోతిగా ఉన్నప్పుడు, మీ చుట్టూ ఉన్న జనులు ఒక ప్రత్యేక ఆత్మను అనుభవిస్తారు అది వారిని మీతో సహవాసము చేయుటకు మరియు మీ మాదిరిని అనుసరించుటకు కోరునట్లు చేయును.

సత్యము మరియు నీతి కొరకు స్థిరముగా నిలబడుటకు వారికి సహాయపడమని మన యువత యొక్క తల్లిదండ్రులను మరియు నాయకులను నేను వేడుకొనుచున్నాను. దేవుని యొక్క రాజ్యములో నేర్చుకొనుట, అవగాహన చేసుకొనుట, మరియు సేవ యొక్క ద్వారములకు వారి దర్శనమును విశాలముగా తెరచుకొనుటకు సహాయపడుము. లోకము యొక్క శోధనలు ఎదిరించుటకు బలమును వారిలో నిర్మించుము. సుగుణము మరియు విశ్వాసమందు నడుచుటకు, ప్రార్థనాపూర్వకంగా ఉండుటకు, మరియు వారి స్థిరమైన లంగరుగా పరలోకమువైపు చూచుటకు సంకల్పమును వారికి ఇయ్యుము.

మన పరలోక తండ్రి మిమ్మల్ని ప్రేమిస్తున్నారని మన యువతకు నేను చెప్పుచున్నాను. మీ కొరకు సంఘ నాయకులు కలిగియున్న ప్రేమను కూడా మీరనుభవించెదరుగాక. మరియు దేవుని యొక్క పిల్లల మధ్య సత్యమందు ఎల్లప్పుడు నడుస్తూ మరియు జ్యోతిగా మీరు నిలబడెదరుగాక.

---

**ఈ సందేశము నుండి బోధన**

"వెలుగు యొక్క బిడ్డగా" ఉండుట అనగా అర్థమేమిటో మీరు బోధించువారితో చర్చించుటకు ఆలోచించుము. అది ఏ బాధ్యతలను అనివార్యము చేయును? ఎప్పుడు వారి జ్యోతి ప్రత్యేకంగా ప్రకాశవంతంగా ఉన్నది మరియు దానిని ఏది ప్రకాశవంతంగా చేసిన సమయాలను మీరు చర్చించవచ్చును. వెలుగు అవసరమైన యువత, లేక సహోద్యోగి, లేక వారి కుటుంబ సభ్యుడు, వంటి ఒక ప్రత్యేక వ్యక్తిని గూర్చి ఆలోచించమని వారిని అడుగుటకు ఆలోచించుము. తరువాత మీరు ఆ వ్యక్తితో జ్యోతిని పంచుకొను విధానము గురించి కలిసి ప్రార్థించవచ్చును.

## యువత

# సంకేత దీపం

సంఘము యొక్క యువత "బహుగా చీకటి అగుచున్న లోకమునకు సువార్త జ్యోతిని ప్రతిబింబిస్తూ వారు దేవాలయ దీపంగా నిలబడుటకు వారు పిలుపు కలిగియున్నారు" అని అధ్యక్షులు మాన్సన్ బోధిస్తున్నారు.

సువార్త పంచుకొనుట
విశ్వసించు
విశ్వాసమును వృద్ధి చేయు
ఇతరులకు వెలుగుగా ఉండుము
మీ జీవితమునకు అది లంగరుగా మారేంతవరకు సాక్ష్యమును మీరు పోషించుము.
లేఖనాలను చదువుము మరియు అధ్యయనము చేయుము
తరచుగా మరియు నిరంతరం ప్రార్థించుము
సేవ
లోబడు

ఈ ప్రాంతాలలో 1 నుండి 5 వరకు మిమ్మల్ని మీరు లెక్కించుకొనుటకు ఆలోచించుము. తక్కువ స్కోరు వచ్చిన ప్రాంతాలలో, లేఖనములందు ఈ విషయాలను మీరు అధ్యయనము చేయవచ్చు లేక వాటిని

పరిశోధించవచ్చు. ఈ విషయాలను మీరు అధ్యయనము చేసిన తరువాత, ఈ ప్రాంతాలలో మీరు బలపరచుకొనగల విధానములను గూర్చి మీరు ఆలోచించవచ్చు మరియు ఆవిధంగా చేయుటకు లక్ష్యములను ఉంచవచ్చు.

## పిల్లలు

### మీ వెలుగును ప్రకాశింపచేయుము

దేవుని యొక్క బిడ్డగా, మీరు వెలుగు యొక్క బిడ్డగా ఉన్నారు. మన రక్షకుడైన, యేసు క్రీస్తును అనుసరించుట ద్వారా మీరు ఎక్కువ వెలుగును సంపాదించగలరు. యేసు క్రీస్తు మరియు పరలోక తండ్రి మిమ్మల్ని ప్రేమిస్తున్నారు మరియు ఇతరుల కొరకు మీరు ప్రకాశించి వారిని క్రీస్తు వద్దకు నడిపించాలని మిమ్మల్ని కోరుచున్నారు. ప్రార్థన చేయుట మరియు లేఖనాలను చదువుట వంటి ఆజ్ఞలను మీరు అనుసరించినప్పుడు మీకై మీరుగా ఉండుట ద్వారా మీరు ప్రకాశించగలరు. కాగితముపై కొన్ని నక్షత్రాలను గీయుము మరియు యేసు క్రీస్తు యొక్క మాదిరిగా ఇతరుల కొరకు మీరు ప్రకాశించగల ఆలోచనలతో వాటిని గుర్తుపెట్టుము (ఉదాహరణకు, "సంఘానికి వెళ్ళుట," లేక "నా కుటుంబానికి సహాయపడుట").

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *First Presidency Message, August* యొక్క అనువాదము Telugu 12588 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసుక్రీస్తు యొక్క దైవిక లక్షణాలు: సాత్వీకము మరియు వినయము

*ప్రార్థనాపూర్వకంగా ఈ విషయాలను అధ్యయనం చేయుము మరియు ఏది పంచుకోవాలో తెలుసుకొనుటకు కోరుము. రక్షకుని యొక్క జీవితము మరియు పాత్రలను గ్రహించుట ఆయనయందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయువారిని దీవించును? ఎక్కువ సమాచారము కొరకు, చూడుము reliefsociety.lds.org వెళ్ళండి.*

***రక్షకుని యొక్క దైవిక లక్షణాలను వివరించు దర్శించు బోధించు సందేశముల పరంపర యొక్క భాగమిది.***

"మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకుని వలెను ఉండవలెను. గొప్పవాడెవడు? భోజనపంక్తిని కూర్చుండువాడా పరిచర్య చేయువాడా? పంక్తిని కూర్చుండువాడేగదా? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయువానివలె ఉన్నాను" (లూకా 22:26–27).

"నమ్రత మరియు వినయము యొక్క శక్తికి రక్షకుడు మన సర్వోన్నతమైన మాదిరి. ఏమైనా, ఆయన తండ్రి చిత్తమునకు తన చిత్తమును అప్పగించుట సమస్త చరిత్రలో మిక్కిలి గొప్ప, మరియు శక్తివంతమైన, సంఘటన. బహుశా సమస్త లేఖనాలలో అత్యంత పరిశుద్ధమైన మాటలలో కొన్నిటిలో ఇవి, "నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధంచును గాక' (లూకా 22:42)."[1]

యేసు క్రీస్తు యొక్క శిష్యులుగా, మనము ఎల్లప్పుడు ఆయనవలె అగుటకు కోరవలెను. "క్రీస్తు వలె ఎక్కువగా అగుటకు సాత్వీకము మనకు చాలా ముఖ్యమైనది," డెబ్బది యొక్క ఎల్డర్ యులిసెస్ సోర్స్ అన్నారు. అది లేకుండా మనము మిగిలిన ముఖ్యమైన సుగుణాలను వృద్ధి చేయలేము. సాత్వీకము కలిగియుండుట బలహీనత కాదు, కాని అది బలము, ప్రసన్నత, ఆరోగ్యకరమైన స్వ-విలువ, మరియు ఆత్మ నిగ్రహమును చూపుచూ, మంచితనము మరియు దయ కలిగి ప్రవర్తించుట అని దాని అర్ధము."[2] ఈ లక్షణమును వృద్ధి చేయుటకు మనము పనిచేసినప్పుడు మనము "తండ్రికి మన చిత్తమును వినయముగా అప్పగించుట దేవుని యొక్క సాధికారతను — మనకు తెచ్చును. అది జీవితపు దుర్దశలను ఎదుర్కొనుటకు శక్తి, శాంతి యొక్క శక్తి, నిరీక్షణ యొక్క శక్తి —రక్షకుడైన యేసు క్రీస్తును గూర్చి ప్రేమ మరియు సాక్ష్యముతో, విమోచన యొక్క శక్తితో కూడ గుండె స్పందించు శక్తి."[3]

### అదనపు లేఖనాలు

మత్తయి 26:39; యోహాను 5:30; మోషైయ 3:19; హీలమన్ 3:35

### లేఖనములనుండి

క్రీస్తు యొక్క పరిచర్య యొక్క మిక్కిలి ప్రియమైన మరియు అత్యంత శక్తివంతమైన క్షణాలలో ఒకటి, ఆయన తన శిష్యుల యొక్క పాదమును కడుగుట. "భోజనపంక్తిలోనుండి లేచి తన పై వస్త్రము అవతల పెట్టివేసి, యొక తువాలు తీసికొని నడుమునకు కట్టుకొనెను. అంతట పళ్లెములో నీళ్ళుపోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తుడుచుటకును మొదలుపెట్టెను" (యోహాను 13:4–5).

రక్షకుడు ఈ విధిని పరిచయము చేసినప్పుడు, వారి ప్రభువును, బోధకుడును వారి యెదుట మోకరించి అంత వినయముగల సేవను చేయుట శిష్యులకు అతి దుఃఖము కలిగించియుండవచ్చు. తరువాత వారు మరియు మనందరం నేర్చుకోవాలని ఆయన కోరిన పాఠములను యేసు వివరించాడు:

"కాబట్టి ప్రభువును బోధకుడనైన నేను మీ పాదములు కడిగిన యెడల మీరును ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే.

"నేను మీకు చేసిన ప్రకారము మీరును చేయవలెనని మీకు మాదిరిగా ఈలాగు చేసితిని" (యోహాను 13:14–15).

**వివరణలు**


1. Richard C. Edgley, “The Empowerment of Humility,” *Liahona,* Nov. 2003, 99.
2. Ulisses Soares, “Be Meek and Lowly of Heart,” *Liahona,* Nov. 2013, 9.
3. Richard C. Edgley, “The Empowerment of Humility,” 99.


## *దీనిని ఆలోచించుము*

రక్షకుడు చేసినట్లుగా ప్రేమించుటకు మనము సాత్వీకము ఎలా సహాయపడగలదు?

© 2015 by అన్ని హక్కులు కలిగియున్నవి. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *Visiting Teaching Message, August 2015* యొక్క అనువాదము, Telugu. 12588 421.